# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

గురువారం 30 అక్టోబర్ 2025


# అకాల వర్షం.. అన్నదాతకు తీరని శోకం

## రైతులను వణికిస్తున్నమొంథా తుఫాన్..
## నేలకొరుగుతున్న వరి పైర్లు.. రైతులకు కోలుకోలేనిదెబ్బ
## ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతుల వేడుకోలు



**కోదాడ, అక్టోబర్ 29 (నినాదం):** వరుస తుఫానులు రైతాంగాన్ని వణికిస్తున్నాయి వీడని వర్షంతో అన్నదాత తీవ్రంగా నష్టపోతున్నారు.మెంథా తుఫాన్ ప్రభావం వరి పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. ఇప్పటికే నాలుగైదు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. దీనితో వారి పొలాల్లో నీరు చేరి వారి కోతలు కోయలేని పరిస్థితి ఏర్పడింది. పలుచోట్ల వారి పైర్లు నేలకొరి గాయి. మరో 48 గంటలు ప్రభావం ఉంటుందని అధికారులు పేర్కొనడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. .తీవ్ర తుఫాను కారణంగా సూర్యాపేట జిల్లాకు సరిహద్దు ప్రాంతాలైన గుంటూరు, కృష్ణా జిల్లాలపై మొదా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యం లో కోదాడ హుజూర్నగర్ పరిసర ప్రాంతాల్లోని రైతులుభయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కోదాడ రూరల్ పరిధితో పాటు అనంతగిరి మండలంలోని పలు గ్రామాలలో పంట నేలకొరిగింది... అమీనాబాద్ గ్రామానికి చెందిన కౌలు రైతు రామినేని దేవమని తన ఎకరన్నారా పొలం నేలకొరిగిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలోని రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది.

**గిట్టుబాటు ధర లభించదేమోనని ఆందోళన...**

వరిపైర్లు నేల వాలడం గిట్టుబాటు ధర లభించక నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల ఆవేదన అంతా ఇంతా కాదు. జూలై, ఆగస్టు మాసాల్లో భారీ వర్షాలకు వేసిన వరి నాట్లు అన్ని వరద ప్రవాహానికి కొట్టుకుపోయాయి. వరి పొలాల్లో ఇసుకమేట వేసింది. వరద నీరు వరి పొలాలపై ప్రవహించడంతో తిరిగి రైతులు నాట్లు వేశారు. దీంతో పెట్టుబడి కూడా పెరిగింది. ఆశించిన వర్షాలు కురిసి సకాలంలో వానాకాలం వరి సాగు చేసిన రైతులు మంచి పంట దిగుబడి వస్తుందని ఆశించారు. కానీ వారి కోతల సమయంలో తుపాను ప్రభావంతో కోలుకోలేని దెబ్బ తగిలిందని వారువాపోతున్నారు.పంట చేతికి వచ్చే సమయానికి ప్రతి సంవత్సరం రైతులు ఏదో ఒక ప్రతిభందకంతో ఇబ్బందులు పడుతున్నారు. వరి కోతలు కోసే సమయానికి అకాల వర్షాలు కురవడం, తుఫాను రావడం రైతుల నడ్డి విరుస్తున్నాయి.

### కనీస సౌకర్యాలు కరువు...!

కోదాడ నియోజక వర్గ వ్యాప్తంగా 60 ఐకేపీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు పది రోజుల క్రితమే ప్రారంభం కాగా నేటికీ కొన్ని కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు, గన్నీ సంచులు, కనీస సౌకర్యాలు కరవయ్యాయని రైతులు ఆరోపిస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ఆర బెట్టుకోవడమే సరిపోతుందని తేమ రావటానికి రోజులు గడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యానికి తేమతో సంబంధం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని కేంద్రాల్లో సదుపాయాలు లేమి కారణంగా జాతీయ ప్రధాన పైనే ధాన్యం ఆరబోయాల్సిన పరిస్థితి ఏర్పడింది.మోతె మండలం మినహా కోదాడ, మునగాల, నడిగూడెం, అనంతగిరి, చిలుకూరు మండలాల్లోని భూమి సాగర్ ఆయకట్టు కిందే సాగు. ఏటా 1.35 లక్షల ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్నారు. ఇప్పటికే కోతలు ప్రారంభం అయ్యాయి. తుపాను కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని అధికారులు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలి.




## విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్

**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 29( నినాదం):** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం జరగనున్న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్, డిగ్రీ ,పీజీ, యూనివర్సిటీ బందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాసంస్థలకు బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. బకాయిలు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంద్ ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు ఆకారపు సాయి ప్రవీణ్ కడియం భరత్ రాము అవేజ్ ,తదితరులు పాల్గొన్నారు



## నూతన ఎంపీడీఓకు ఘన సన్మానం

**మహాముత్తారం, ఆక్టోబర్ 29(నినాదం):** మహాముత్తారం మండల నూతన ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన నిశాంత్‌ను అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు లింగమల్ల సడవలి రావ్. మండల అధ్యక్షులు రామగిరి రాజు, ముఖ్య సలహాదారులు గంధం రాజు, ప్రధాన కార్యదర్శి లింగమల్ల శంకర్, ప్రధాన కార్యదర్శి పులియాల సురేష్,కార్యవర్గ సభ్యులు రాదారపు వెంకటేష్ పాల్గొన్నారు.




## మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నియామకం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మోడ్రన్ కబడ్డీ అధ్యక్ష కార్యదర్శుల నియామకం జరిగింది. మోడ్రన్ కబడ్డీ రాష్ట్ర అధ్యక్షులు కుంభం రామ్ రెడ్డి సూచన మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతి ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన జనరల్ బాడీ, రిఫరీ అభివృద్ధి, మోడ్రన్ కబడ్డీ పై క్రీడాకారులకు అవగాహన సదస్సు ల నిర్వహణ గురించి పలు సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పసుల లక్ష్మణ్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు లకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు మాట్లాడుతూ జిల్లా నుండి ఉత్తమ క్రీడాకారులను తయారు చేస్తామని అన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కుంభం రామ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిడి వినీత్ లావుడియా సారయ్య బొక్క శ్రీధర్ గంగారాం శ్రీనివాస్ నాయక్ బుర్ర శివ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల రక్షణకే షీ టీంలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మహిళలు, విద్యార్థుల రక్షణ కోసమే షీ టీంలు పని చేస్తాయని పలువురు అధికారులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు భూపాలపల్లి షీ టీం భరోసా సిబ్బంది సంయుక్తంగా తేజస్విని జూనియర్ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులు ఒంటరిగా ప్రయాణించే సమయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే మౌనంగా ఉండకుండా వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల నమ్మకాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. అదేవిధంగా మానవ అక్రమ రవాణా, మహిళా భద్రత, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, సైబర్ సెక్యూరిటీ సేవలపై అవగాహన కల్పించారు. ఎటువంటి ఆపద ఎదురైనా 1930 టోల్ ఫ్రీ నంబర్ లేదా షీ టీం వాట్సాప్ నంబర్ 8712658162 ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు చదువుతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్చుకోవడం అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, కానిస్టేబుల్ ఇర్ఫాన్, శ్రీనివాస్, మరియు భరోసా టీం భూపాలపల్లి సభ్యులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలే

### రైతులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలే: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లా వ్యాప్తంగా ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ, సహకార, రవాణా, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలు ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుసరించి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో మొత్తం 44,396 హెక్టార్లలో వరి పంట సాగు జరిగిందని, దాదాపు 1.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరే అవకాశం ఉన్నందున, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు, మిల్లర్లకు సూచించారు. జిల్లాలో సహకార సంఘాలు, డిఆర్డీఏద్వారా 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి కోతలు ప్రారంభం అవుతున్నందున నిర్దేశించిన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లుపై ధ్రువీకరణ నివేదికలు ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేలా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు తదుపరి తక్షణమే ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడ గన్నిసంచులు, టర్పాలిన్‌లు,ఎలక్ట్రానిక్ కాంటాలు, ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు, కనీస మద్దతు ధర వివరాలతో రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యంలో రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా ప్యాడి క్లీనింగ్ మిషన్లతో శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు జరిగిన వెంటనే ఏపీఎంలు, సహకార సంఘాల సీసీలు రైతుల వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలని, గరిష్టంగా 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు సమన్వయం పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పవర్ పాయింట్ ద్వారా అవగహన కల్పించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యాన దర్శినిని సద్వినియోగం చేసుకోవాలే...జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జిల్లాలో ఉద్యాన పంటలపై అవగాహనను మరింత పెంచి, రైతులకు సాంకేతిక సమాచారంసమయానుకూలంగా చేరేలా చేసేందుకు ఉద్యాన దర్శిని పుస్తకాలు ఉ పయోగ. పడతాయనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాల యంలో ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, మండల వ్యవసాయ అధికారులకు ఉద్యాన దర్శిని పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులకు ఆధునిక పద్ధతులు, పంట సంరక్షణ, మార్కెట్ సదుపాయాలు, రాయితీల వివరాలు క్షేత్ర స్థాయిలో విస్తరణాధికారులు రైతులకు తెలియచేయాలని తెలిపారు. ఉద్యాన దర్శిని పుస్తకంలోని సమాచారాన్ని గ్రామస్థాయికి చేర్చి ప్రతి రైతును ప్రయోజనవంతులను చేయాలని సూచించారు. జిల్లాలో ఉద్యాన పంటల విస్తరణకు ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాల వివరాలు రైతులకు అర్థమయ్యేలా, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖాధికారి సునీల్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి జాడి బాపురావు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డీఓ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ సిలిండర్ల ద్వారానే మధ్యాహ్న భోజనం వండాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్ల ద్వారానే మధ్యాహ్న భోజనానికి వంట చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో కట్టెల ద్వారా వంట చేసే పద్ధతికి స్వస్తి చెప్పాలని, అన్ని పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్ ద్వారానే మధ్యాహ్న భోజనానికి వంట చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ఎల్పిజి కనెక్షన్ ప్రతి పాఠశాలలో తీసుకునే విధంగా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. రాబోయే నెల రోజుల్లో కనెక్షన్లు తీసుకునే ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారులు, క్లస్టర్ హెడ్మాస్టర్లు ప్రభుత్వ పాఠశాలల్లో నిత్యం సందర్శనలు చేయాలన్నారు. పాఠశాలల విజిట్స్ కు సంబంధించి అక్టోబర్ నెలలో నిర్దేశించిన లక్ష్యాలను రాబోయే రెండు రోజుల్లో సాధించాలన్నారు. విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్ లో మెరుగుదల కనిపించిందని, ఇంకా వేగంగా అపార్ ఐడి జనరేషన్ ప్రక్రియ నిర్వహించి మొత్తం విద్యార్థులకి పూర్తి చేయాలన్నారు. ఇక గణితంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గణిత విషయానికి సంబంధించిన మార్కుల రిపోర్టులను ఎప్పటికప్పుడు నివేదించాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ చెకప్స్ చేయించడమే కాకుండా అట్టి సమాచారాన్ని సంబంధిత పీఎం పోషన్ పర్ఫామెన్స్ పోర్టల్ లో అప్డేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బందికి సంబంధించిన ఎఫ్ఆర్ ఎస్ అటెండెన్స్ సైతం మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, మండల విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు






# ఉచిత విద్య కోసం విద్యార్థులు ఉద్యమించండి

### హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ పిలుపు

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం):** ఉచిత విద్య కోసం విద్యార్థులు అందరూ ఉద్యమించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం రోడ్డులో సితార గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో పి డి ఎస్ యు 4వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా రెండవ రోజు బుదవారం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్ రెడ్డి పిడిఎస్యు జెండాను ఆవిష్కరించి విద్యార్థి ప్రతినిధుల మహాసభను ప్రారంభించారు. అనంతరం పిడిఎస్యు విప్లవ విద్యార్థి ఉద్యమంలో అమరులైన విద్యార్థి వీరులకు సంతాప తీర్మానాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సాంబ ప్రవేశపెట్టగా మహాసభ ఆమోదించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం రాష్ట్రవ్యాప్తంగా మహాసభలకు విచ్చేసినటువంటి విద్యార్థి ప్రతినిధులకు ఆహ్వాన సంఘ అధ్యక్షులు ఏం.రాఘవాచారి స్వాగత ఉపన్యాసం చేశారు.ఆ తర్వాత ప్రారంభమైన విద్యా గోష్టిలో మొదటి అంశమైన "నూతన జాతీయ విద్యా విధానం - శాస్త్రీయ విద్య" మధ్య వైరుద్యాలు అనే అంశంపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ ప్రసంగించారు. సమాజంలో ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న వర్గాలకే విద్యను అందించే విధంగా పేద, దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాలకు విద్యను అందకుండా చేసే విధంగా విద్యా ప్రైవేటీకరణ వ్యాపారీకరణను ప్రోత్సహిస్తూ బ్రాహ్మణీయ హిందుత్వవాదులు, పెట్టుబడుదారులు కలిసి కుట్రలు చేస్తున్నారని చెప్పారు. దీనికి వ్యతిరేకంగా అందరికీ సమానమైన ఉచిత విద్య కోసం మొదటి సామాజిక విద్యా ప్రదాతలు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేల స్ఫూర్తితో పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, సంఘ పరివార్ శక్తులు కలిసి నూతన జాతీయ విద్యా విధానాన్ని మూడు భాగాలుగా విభజించారని, అందులో భాగంగా విద్యను వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ చేయడం, విద్యలో మతపరమైన అంశాలను చేర్చడం జరిగిందన్నారు. విద్యపై కేంద్రం పెత్తనం చేయడం వంటి మూడు ప్రధాన విషయాలను జాతీయ విద్యా విధానంలో భాగంగా దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా 1964లో ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సూచించిన కామన్ విద్యా విధానం కోసం సైన్సు బోధించే శాస్త్రీయ విద్యా విధానం కోసం పిడిఎస్యు విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రెండవ సెషన్ లో పిడిఎస్యు 50 ఏళ్లలో నిర్వహించిన పోరాట క్రమాన్ని, విద్యార్థుల త్యాగాలను గురించి పిడిఎస్యు పూర్వ రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ కవి జనజ్వాల వివరించారు.ఈ మహాసభలో పిడిఎఫ్ జాతీయ నాయకులు ఈ.విజయ్ కన్నా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎండి.రఫీ, ఎస్.కిరణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్ తదితరులు మాట్లాడారు. ఈ మహాసభలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.పవన్ కుమార్, రాచకొండ రంజిత్, సతీష్, జె.గణేష్, కే.గణేష్, సైదులు, అర్జున్, వంశీ రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఎడతెరిపిలేని భారీ వర్షాలు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై ఇరిగి రవి



**మునుగోడు అక్టోబర్ 29 (నినాదం):** మొంథా తుఫాన్ వలన రానున్న మూడు రోజులు మండలంలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మునుగోడు ఎస్సై ఇరిగి రవి తెలిపారు.వాహన చోదకులు రోడ్లపై జాగ్రత్తగా ప్రయాణించాలని, రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు ట్రాన్స్ పార్మర్ల వద్ద జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఏదైనా ఇబ్బంది ఉన్నట్లయితే, తక్షణమే అధికారులకు లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు. ప్రజలందరూ సహకరించి, సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల ప్రభావంతో, లోతట్టు ప్రాంతాలలో నీరు చేరే అవకాశం ఉన్నందున చిన్నారులను, వృద్ధులను ఒంటరిగా ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు పంపించవద్దని ఆయన సూచించారు. వర్షాలతో చెరువులు కుంటలు నిండి ప్రవేశిస్తున్నందున, ప్రజలందరూ పోలీసు వారి సూచనలతో తమ కుటుంబాల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వగలరని ఆయన మనవి చేశారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు, పౌరుల భద్రత దృష్ట్యా అవసరమైతే తప్ప! ఎట్టి పరిస్థితుల్లోను ఎవరు బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ సాయి కృష్ణ గోశాల గోవులకు వైద్య పరీక్షలు



**చింతపల్లి, అక్టోబర్ 29 (నినాదం)** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి కృష్ణ గోకులంలోని గోవులకు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోశాలలోని ఒక గోవు కొమ్ముకు ఇన్ఫెక్షన్ రావడంతో స్థానిక పశు వైద్యాధికారి భాను కిరణ్ చికిత్స చేశారు. ఆలయ కమిటీ సభ్యుడు, గోశాల పర్యవేక్షకుడు కుంభం పుల్లారెడ్డి పర్యవేక్షణలో గోశాలలోని గోవులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.




## బ్రేయిన్ స్ట్రోక్‌ను సకాలంలో గుర్తిస్తే రికవరీ చేయవచ్చు

**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం):** బ్రేయిన్ స్ట్రోక్‌ను సకాలంలో గుర్తిస్తే సులభంగా రికవరీ చేయవచ్చని మెడికవర్ వైద్యులు వెల్లడించారు. వరల్డ్ బ్రేయిన్ స్ట్రోక్ డేను పురస్కరించుకొని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. వంశపారంపర్యం, షుగర్, బీపీ, కొలెస్ట్రాల్, స్థూలకాయం, ఆల్కహాల్, పొగత్రాగడం, గుండె సమస్యలతో బ్రేయిన్ స్ట్రోక్ ప్రమాదం ఉంటుందన్నారు. బ్రేయిన్ స్ట్రోక్‌పై అవగాహన లేక కాళ్లు, చేతులు పడిపోయి, మూతి వంకరపోయిన తర్వాత ఆసుపత్రికి రావడం వల్ల రికవరీలో జాప్యం జరుగుతుందని తెలిపారు. స్ట్రోక్‌కు గురైన 4 గంటల లోపు అంటే గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి తీసుకువస్తే థ్రాంబోలైసిస్ అనే ఇంజక్షన్‌ను వేసి రికవరీ చేయడం, ఆలస్యమైతే లక్షణాలను బట్టి సర్జికల్ క్లిప్పింగ్, ఎండోవాస్కులర్ థెరపీ, కాయిలింగ్, ఫ్రోడైవర్టర్లు, ఆర్టిరియోవెనస్ మాల్ ఫార్మేషన్, డీ కమోప్రెసివ్ క్రానియోటమి శస్త్రచికిత్స విధానాల ద్వారా రికవరీ చేయవచ్చని వెల్లడించారు. ఆసుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌లు వేణుమాధవ్, ఖాదర్, మెడికల్‌హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుమన్, మెడికవర్ ఆసుపత్రి ఇంటర్వెన్షనల్ న్యూరాలజిస్టు డాక్టర్ సంజయ్ కమిన్వర్, న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి శ్రీకాంత్, మనోజ్, అధిక సంఖ్యలో నగరపాలక సంస్థ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిక్షణం... ప్రాణం విలువైంది

### వరల్డ్ స్ట్రోక్ డే..2025 సందర్భంగా డాక్టర్ కె రాజేందర్



**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం):** ప్రతిక్షణం ప్రాణం అత్యంత విలువైనద ని.. ప్రాణాన్ని రక్షించడంలో మనం తీసుకునే జాగ్రత్తలు ఎంతో ఉపయోగ పడతాయని అమృతా న్యూరో హాస్పిటల్ ఎండి డి ఎం డాక్టర్ కందికొండ రాజేందర్ అన్నారు.జమ్మికుంట లోని అమృత న్యూరో హాస్పిటల్ డాక్టర్ కందికొండ రాజేందర్ వరల్డ్ స్ట్రోక్ డే 2025 సందర్భంగా బ్రెయిన్ స్ట్రోక్ గురించి వివరించారు. వరల్డ్ స్టోక్ 2025 థీమ్ ప్రతి నిమిషం చాలా విలువైనది.బ్రెయిన్ స్ట్రోక్ వస్తే సెకండ్ కు 32000, నిమిషానికి 19 చనిపోయి మెదడుకు సంబంధించిన రక్తప్రసరణ మీద తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా బ్రెయిన్ స్ట్రోక్ తో మరణిస్తున్న దేశాల జాబితాలో మన దేశం రెండో స్థానంలో ఉందన్నారు. పక్షవాతాన్ని వచ్చినప్పుడు మాటలు తడబడు రావడం,ఒక కాలు/ఒక చేయి బలహీనంగా మారడం, మతిమరుపు,సరిగా నడవలేకపోవడం,ఒక ప్రక్కకు తోలినట్లుగా ఉండడం కనిపిస్తాయి అన్నారు. ఈ లక్షణాలు గుర్తించిన నాలుగున్నర గంటల్లోపు సరైన వైద్యం అందించి మెదడుకు రక్తప్రసరణనుపునరుద్ధరించగలిగితే పక్షవాతం తీవ్రత నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. త్రంబోలైసిస్ ఇంజక్షన్ ను నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చేసుకోవాలని సూచించారు మనిషికి వచ్చే పక్షవాతంలో రెండు రకాలు ఉంటాయి. మొదటిది ఇష్క్మిస్ట్రోక్( రక్తం గడ్డ కట్టడం) మెదడులోని రక్తనాళాల్లో రక్త ప ప్రసరణ సక్రమంగా లేక శరీరంలోని కొన్ని భాగాలు చచ్చుబడి పోతాయి, రెండోది హెమరేజిక్ స్ట్రోక్ (రక్తస్రావం) మెదడులో రక్తనాళాలు అంతర్లీనంగా రక్తస్రావం జరుగుతుండడం పక్షవాతం వచ్చేందుకు పలు కారణాలు ఉంటాయి అని పేర్కొన్నారు. ముఖ్యంగా వయసు పెరగడం వారసత్వం ధూమపానం మద్యపానం.. అధిక పని ఒత్తిడితో పక్షవాతం వచ్చేందుకు కారణాలు డయాబెటిస్,రక్తపోటు(బిపి), స్థూలకాయం సమస్యలు ఉంటే పక్షవాతం వస్తుందని తెలిపారు.

## భారీ వర్షాల ప్రభావం మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### తాహసిల్దార్ ముప్పు కృష్ణ విజ్ఞప్తి




**నల్లబెల్లి అక్టోబర్ 29 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిధిలో గత కొన్ని గంటలుగా, అలాగే వచ్చే రోజుల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ న్నందున ప్రజలందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలని మండల తహసీల్దార్ ముప్పు కృష్ణ తెలియజేశారు. వర్షాల కారణంగా విద్యుత్ సమస్యలు, చెరువులు, వాగులు పొంగిపోవడం, పాత ఇళ్లు కూలిపోవడం వంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం క్రింది సూచనలు ఖచ్చితంగా పాటించవ లసిందిగా విజ్ఞప్తి. భద్రతా సూచనలు, కరెంట్ స్తంభాలు, విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు దగ్గరగా వెళ్లకండి. తడి నేలపై కరెంట్ లీక్ అవ్వడం వల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. రహదారులపై నీరు నిల్వ ఉంటే, మ్యాన్‌హోల్స్ లేదా డ్రైనేజీ మూతలు కనిపించకపోవచ్చు. అందువల్ల నీటిలో నడిచేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండండి. వాగులు, చెరువులు, వంతెనల వద్దకు వెళ్లకండి ఉధృతంగా ప్రవహించే నీటికి దగ్గరగా వెళ్ళకండి. వర్షాల కారణంగా వ్యవసాయ పొలాలు, ఇళ్ల పరిసర ప్రాంతాల్లో విషసర్పాలు బయటకు రావచ్చు. ఇళ్ల చుట్టుపక్కల ప్రదేశాలు శుభ్రంగా ఉంచండి. పాత గోడలు, పాత ఇళ్లు బలహీనంగా ఉన్నట్లయితే వాటి వద్ద నివసించకండి లేదా తాత్కాలికంగా ఇతర సురక్షిత ప్రదేశానికి వెళ్లండి.

**అత్యవసరమైతే తప్ప ఇంటి బయటకు వెళ్లకండి:**

వర్షాల సమయంలో బయటకు వెళ్లడం ప్రమాదకరమవుతుంది. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లి, తగిన రక్షణ చర్యలు తీసుకోండి ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రాధాన్యత, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల భద్రతను కాపాడుకోవడానికి పై సూచనలు పాటించగలరు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే అధికారులను సమాచారం ఇవ్వండి.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవల కోసం కేంద్ర మంత్రి కృషి

### కోటి 50 లక్షల సిఎస్ఆర్ నిధులతో వైద్య పరికరాలను అందించిన బండి సంజయ్

### రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిని విస్మరించింది..

### జమ్మికుంట ఆసుపత్రిలో అనేక సమస్యలున్నాయి...

### ప్రభుత్వాసుపత్రికి అవసరమైన వైద్యులను వెంటనే నియమించాలి.

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి






**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం):** జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పనిచేస్తున్నారని, ఆ దిశగా రూ.1 కోటి 50 లక్షల సి ఎస్ఆర్ నిధులతో 15 రకాల విలువైన వైద్య పరికరాలు సామాగ్రిని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అందించారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సిఎస్ఆర్ నిధులతో వైద్య పరికరాలను అందజేసిన నేపథ్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం రోజున జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆస్పత్రిని సందర్శించారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆస్పత్రి స్థితిగతులను గంగాడి కృష్ణారెడ్డి ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జమ్మికుంట ప్రాంతంలో పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలకు పెద్ద దిక్కుగా ఉన్న జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. ఆసుపత్రిలో వివిధ విభాగాల కు అవసరమైన వైద్యుల కొరత ఇక్కడ తీవ్రంగా ఉందన్నారు. సరైన మందులు, ఆరోగ్య పరీక్షలు కూడా లభించలేని స్థితిలో జమ్మికుంట ప్రభుత్వాసుపత్రి ఉందన్నారు. ఇక్కడి ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలు లభించకపోవడంతో జమ్మికుంట ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇక్కడి ప్రాంత ఆస్పత్రి సమస్యలను తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ జమ్మికుంట ఆసుపత్రి కి అవసరమైన వైద్య పరికరాల కొరతను తీర్చాలనే ఉద్దేశంతో, పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య అవసరాల కోసం వినియోగించే విలువైన 15 రకాల వైద్య పరికరాలను అందించారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోవాలని, ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రధానంగా జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో వివిధ విభాగాల్లో పని చేసే వైద్యుల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే ఆ సమస్యను పరిష్కరించడానికి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు రమణా రెడ్డి, బచ్చు శివకుమార్, కైలాసకొటి గణేష్, రాజేష్ ఠాకుర్, తిరుపతి రెడ్డి, బల్సుకూరి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, రామ రెడ్డి, కేస స్వరూప, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, ఆకుల తిరుపతి, యాంసాని సమ్మయ్య, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్వాహకులు జాగ్రత్త పాటించాలి

**నూతనకల్ అక్టోబర్ 29 నినాదం:** అకాల వర్షం ప్రభావం చూపే అవకాశం ఉన్నందున బుధవారం మండల పరిధిలోని పలు ఐకెపి కొనుగోలు సెంటర్లను ఎంపీడీవో సునీత పరిశీలించారు. మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో రైతన్న నష్టపోకుండా జాగ్రత్తలు పాటించాలని టార్పలిన్లు వినియోగించి ఇప్పటికే కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యం తడవకుండా చూడాలన్నారు.తాళ్ల సింగారం పాతర్లపాడు వెళ్లే కల్వర్టును పరిశీలించారు.

## మొంథా తుఫాను వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



మునుగోడు అక్టోబర్ 2(నినాదం) మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన, బీఆర్ఎస్ మునుగోడు మండల నాయకులు గంగనబోయిన శ్రీశైలం యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. మొంథా తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉందని అన్నారు.



## టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్

### భారీగా తరలి వెళ్లిన విద్యార్థులు..

**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం):** బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలంటూ జమ్మికుంట నుండి సుమారు వందమంది విద్యార్థులు కలెక్టర్ కార్యాలయం ముట్టడికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 800 మంది విద్యార్థులతో కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి చేయడం జరిగిందని వారు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో తమ ఫీజు రియంబర్స్మెంట్ కోసం కలెక్టరేట్ ముట్టడికి వచ్చిన విద్యార్థులపై పోలీసులు అడ్డుకోవడం దారుణమని వారు అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేస్తూ నిధులు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థి సంఘ నాయకులను పోలీసుల అరెస్టు చేసి సిటీ పోలీస్ స్టేషన్ ట్రైనింగ్ సెంటర్ కి తరలించినట్లు వారు పేర్కొన్నారు. అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తి లేదని విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని లేకపోతే ధర్నాలు రాస్తారోకోలు చేయడానికి అయినా మేము సిద్ధం అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్ ఆవుల తిరుపతి జవ్వాజి అనిల్ ఒల్లాల శ్రీకాంత్ ఆలేటి శ్రీరామ్ నల్లగాషా హరీష్ యాదవ్ చింతల కౌశిక్ వెలిశెట్టి నాగరాజు నరేందర్ శివ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

### ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక సభ్యుడు బానోత్ ప్రవీణ్ నాయక్ విజ్ఞప్తి

**నల్లబెల్లి అక్టోబర్ 29(నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో నల్లబెల్లి మండలంలో ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక సభ్యుడు బానోత్ ప్రవీణ్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ, ఈ సమయంలో ఎవరూ వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయరాదు. గ్రామాలు, తండాలు, పట్టణ ప్రాంతాల్లో కరెంటు స్తంభాలు, తీగలు వంటి వాటికి దూరంగా ఉండాలి. పిల్లలు బయట ఆడటానికి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాలు, ఆశ్రయ శిబిరాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్లు, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు తక్షణ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రతకే ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ కష్ట సమయంలో ప్రతి ఒక్కరూ పరస్పరం సహాయం చేసుకుంటూ భద్రతతో ఉండాలి,అని తెలిపారు.

## కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

### 23వ రోజు 150 మంది అయ్యప్ప మాలదారులు బిక్ష స్వీకరణ



**కోదాడ, అక్టోబర్ 29 (నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 23వ రోజు బుధవారం 150 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. . అత్యంత నిష్టతో అయ్యప్ప మాలదారులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలు సహకారం అందించాలని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురు స్వామి కోరారు. ఈ కార్యక్రమం లోకొండపల్లి వాసు గురుస్వామీ,మట్టపల్లి రాంమ్మూర్తి, కొండపల్లి కిషన్ రావు, గాదం శ్రీను, పి. నరసింహారావు, చింతకుంట రామకృష్ణ, పాలిక కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అర్బన్ బ్యాంకును విజయపథంలో నడిపిస్తాం

### విశ్వాసనీయతకు చిరునామా,మా ప్యానల్..

### ప్యానల్ అభ్యర్థుల గెలుపు కోసం లేక్ పోలీస్ స్టేషన్, మానేరు డ్యాంపై ప్రచారం

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం):** విశ్వాసంగా సేవలందించడమే ధ్యేయంగా మీ ముందుకు వచ్చిన మా పానల్ అభ్యర్థులను అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. విశ్వాసనీయతకు చిరునామా మా ప్యానల్ అభ్యర్థులు అనీ ఏలాంటి లాభాపేక్ష లేకుండా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, వారిని ఎన్నికల్లో ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉదయం కరీంనగర్ లోని లేక్ పోలీస్ స్టేషన్, మానేరు డ్యాం కట్టపై అర్బన్ బ్యాంకు అభ్యర్థుల గెలుపు కోసం వెలిచాల రాజేందర్ రావు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వాకర్సు, మహిళలు సీనియర్ సిటిజన్స్, పలువురు ప్రతినిధులను కలిసి తమ ప్యానల్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వాకర్సు, స్విమ్మర్స్, క్రీడాకారులు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో రాజేందర్ రావు ప్రత్యేకంగా మాట్లాడారు. విశ్వాసంగా. అవినీతి రహితంగా సభ్యులు మెచ్చేలా.. డిపాజిట్లకు రక్షణ కల్పించేలా.. వారిలో నమ్మకం కలిగేలా అర్బన్ బ్యాంకును తెలంగాణ రాష్ట్రంలోనే స్మార్ట్ బ్యాంకుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. జాతీయ బ్యాంకులకు దీటుగా అర్బన్ బ్యాంకును తీర్చిదిద్దుతామని మెరుగైన సేవలు అందించేలా డిజిటలైజేషన్ హామీ ఇచ్చారు. ఖాతాదారులకు వెంట వెంటనే సేవలు అందేలా బ్యాంకును సంస్కరిస్తామని చెప్పారు. అర్బన్ బ్యాంకు అభివృద్ధిలో మా తండ్రి మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ జగపతిరావు కీలక పాత్ర ఉందని తెలిపారు. గతంలో అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నాలుగుసార్లు సొంతంగా ప్యానల్ ఏర్పాటు చేసి గెలిపించుకున్నారనీ, రెండుసార్లు ముద్దసాని కనుకయ్య ఒకసారి బొమ్మరాతి రాజేశం మరోసారి డి శంకర్ కు అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా అవకాశం కల్పించారని తెలిపారు. తన తండ్రి అర్బన్ బ్యాంకు అభివృద్ధికి ఏ విధంగా కృషి చేశారో.. అదే విధంగా తాను ముందుండి బ్యాంకును అన్నిరంగాల్లో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తాను ముందుండి బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తాననీ, ఎక్కడికెళ్లినా అర్బన్ బ్యాంక్ మెంబర్లు తమ ప్యానెల్ కు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారనీ, వారినీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిపల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి కాంగ్రెస్ నాయకులు, ఆకుల ఉదయ్ అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే ప్రధానం

### తుఫాను నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని

### కాంగ్రెస్ నేత తక్కలపల్లి రవీందర్ రావు సూచన



**నల్లబెల్లి అక్టోబర్ 29 (నినాదం):** వరంగల్ జిల్లా నర్సంపేట తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు జిల్లా అధికారులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు సూచించారు. జిల్లా వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా స్థాయి అధికారులతో సమావేశమై, వర్షాల ప్రభావం వల్ల ప్రజలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తక్కలపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ, మెంతా తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవెన్యూ, ఆర్డీవో వంటి శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండి పరిస్థితులను సమీక్షించాలి, అని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించేలా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలి. చెరువులు, వంకలు నిండి ఉ ధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున తాసిల్దార్లు, ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని ప్రతి గ్రామాన్ని పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలి. పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలి ,అవసరమైతే ప్రజలను ముందస్తుగా తరలించాలి. చెరువులు, వంకలు పర్యవేక్షించాలి ,నీటి మట్టాలు పెరగడం వల్ల ప్రమాదం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రవాణా, విద్యుత్, రోడ్ల భవనాలు, నీటిపారుదల శాఖలు సమన్వయం, ఎక్కడైనా అడ్డంకులు ఏర్పడకుండా ముందుగానే చర్యలు చేపట్టాలి. గ్రామ స్థాయి అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ, తాసిల్దార్లు, ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు సహాయం చేయాలి. ప్రజలకు సూచన, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదు, అధికారుల సూచనలు పాటించాలి. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతే ముఖ్యమని, వర్షాల తీవ్రత దృష్ట్యా అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో పని చేయాలి. వర్షాల ఉ ధృతిని తక్కువగా అంచనా వేయకుండా ప్రతి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి,అని తెలిపారు. వర్షాల తీవ్రత కొనసాగుతున్న తరుణంలో జిల్లా ప్రజలందరూ అధికారుల సూచనలను పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

గురువారం, తెలంగాణ
30 అక్టోబర్ 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## 10 కోట్ల విలువైన పార్క్ స్థలాన్ని రక్షించి, ఫెన్సింగ్ వేసిన హైడ్రా

### కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు





**కుద్బుల్లాపూర్, అక్టోబర్ 29 (నినాదం):** నిజాంపేట్ కార్పొరేషన్ సర్వేనెంబర్ 93, నిజాంపేట్ ,బృందావన్ కాలనీలోని 20 గుంటల స్థలం పార్కుగా పేర్కొంటూ 2020లో కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్కు స్థలంగా కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోకుండా మున్సిపల్ అధికారులు అభివృద్ధి చేయకపోవడం వల్ల కబ్జాదారులు రెండు నెలల కిందట పార్కు స్థలాన్ని ఆక్రమించుకోవడానికి అనేక ప్రయత్నాలు చేశారు. అక్రమార్కుల ప్రయత్నాలపై కాలనీవాసులు, ఆకుల సతీష్ బృందం పార్కు స్థలాన్ని ఆక్రమించుకోవడంను అడ్డుకోవడం, హైడ్రాధికారులకు ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారుల ఆదేశాల మేరకు బాచుపల్లి పోలీసులు వర్క్ స్థలాన్ని కబ్జాకు ప్రయత్నించిన వారిపై కేసు నమోదు చేశారు. రెండు నెలల్లోనే పార్కు సంబంధించి ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు మేరకు డిఐ సర్వే పూర్తి చేసి పార్కు ప్రభుత్వ స్థలంగా గుర్తించి స్కెచ్ ప్లాన్ ఇచ్చారు. దాని సంబంధించిన అన్ని పత్రాలతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ నీ కలిసి మెమోరాండం ఇవ్వడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చిన విధంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు సీఐ నరేష్ ఆధ్వర్యంలో పార్క్ స్థలానికి ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డు పెట్టడం పై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేయడం కాకుండా, హైడ్రా అధికారులకు అనుకూలంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ఇప్పటికైనా పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయడానికి మున్సిపల్ కమిషనర్ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసి ప్రజలకు వినియోగం లోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అరుణ్ రావు, చంద్రశేఖర్,కామేశ్వర్రావు,మురళీధర్ రావు,సతీష్,శరత్ కుమార్,సుదీంద్ర వేర్మా,ఎస్.కమేశ్వర రావు, శైలజా, కుసుమ,స్వాతి,కృష్ణ కుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి వీరన్నపల్లి రోడ్డు ధ్వంసం

### అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి



**మహేశ్వరం అక్టోబర్ 29 (నినాదం):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వీరన్నపల్లి గ్రామంలో కురిసిన అకాల వర్షం గ్రామ రహదారులను పూర్తిగా ధ్వంసం చేసింది. మట్టి రోడ్లు గుంతలతో నిండిపోయి, ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతింది. ఫలితంగా గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్డు పై భాగం జారిపోయి, రవాణా వ్యవస్థ దెబ్బతిన్నది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం, ఉద్యోగులు తమ పనిస్థలాలకు చేరుకోవడం కష్టంగా మారింది. అత్యవసర పరిస్థితుల్లో వైద్యసేవలు అందించడంలో కూడా ఆటంకాలు ఎదురవుతున్నాయి. గ్రామస్థులు తెలిపారు ః "ప్రతి సారి వర్షం పడితే మా గ్రామం వెలుపలికి వెళ్లడం అసాధ్యం అవుతుంది. రోడ్డు మరమ్మతులు చేయకపోవడంతో మేము చాలా ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు వెంటనే స్పందించాలి" అని వారు కోరుతున్నారు. గ్రామ పెద్దలు మరియు యువకులు కలిసి స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారులు, రోడ్డు నిర్మాణ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల జీవన విధానాన్ని సులభతరం చేయడానికి రహదారి పునర్నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని గ్రామస్థుల డిమాండ్.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి వివాహ వేడుకలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్, నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్న శ్రీనివాస్ రెడ్డి తదితర నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ భరత్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ చిరంజీవి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేష్, పంగా శ్రీనివాసరావు, సత్య ప్రసాద్, జి హెచ్ ఎం సి జీడిమెట్ల 132 డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి రంగయ్య, విజయ్ కుమార్, మహిళా నేతలు సరిత, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడుతున్న పరాకులో లంచావతారులు

**వికారాబాద్, అక్టోబర్ 29(నినాదం):** దివంగత మాజీ సీఎం దామోదర సంజీవయ్య 1960 నుండి 1962 వరకు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా కొనసాగారు. ఈ నేపథ్యంలోనే అవినీతి అధికారుల భరతం పట్టే ఏ సీ బీ ని ఆయన ఆధ్వర్యంలో లోనే ప్రారంభించారు. అయితే గత రెండు సంవత్సరాలనుండి ఏసీబీ దూకుడు పెంచింది లంచావతారుల భరతం పడుతోంది. రోజుకు ఒక తిమింగలాన్ని వలపన్ని పట్టుకుంటున్నారు. ఆయినప్పటికి అవనితీ అధికారులు పారాకులోనే ఉంటున్నారు. భయం లేకుండా లంచాలు తీసుకుంటూ దొరికి పోతున్నారు. దీన్ని బట్టి చూస్తే రాష్ట్రం లో ఇష్టారాజ్యాంగ లంచాలు తీసుకుంటున్నారని స్పష్టమవుతోంది. గుడ్ విల్ పేరుతో ప్రారంభమైన ఈ విధానం గుట్టు చప్పుడు కాకుండా గుట్టలనే మింగేసె అధికారులు కోకొల్లలుగా తయారైయ్యారు. 1962 ప్రాంతంలోనే ఏ సీ బీ ఆవిర్భావించిందంటే అప్పటి నుండే లంచాలకు మరిగారని భోదపడుతోంది. ఈ నేపథ్యంలో లోనే అప్పటి సీ ఎం ఆయా సంస్కరణలతో పాటు లంచాలు తీసుకునే వారి పట్లకూడ తగిన జాగ్రతలు తీసుకుని ఏ సీ బీ ని ఏర్పాటు చేయడం విశేషం. లంచాలు ఇవ్వడం ప్రజల తప్పిదమా లేక తీసుకోవడం అధికారుల తప్పిదమా అనేది పరిశీలిస్తే ఇరువైపులా సమానమైనా తప్పిదం గొచరిస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు. న్యాయసమ్మతమైన పనులు చేయడానికి లంచం ఇవ్వాల్సిన పనిలేదు. ఈ తరుణంలో అధికారుల ను ని లదీసి పనిచేయించుకునే హక్కు సదరు వ్యక్తికి ఉంది. అలాంటప్పుడు లంచం ఇవ్వడానికి ఆస్కారం లేదు. ఎందుకు ఎప్పుడు లంచం అనివార్యామైయిందని పరిశీలిస్తే తప్పుడు పనులకు, త్వరగతిన పనులు చేయడానికి, లంచాలు ఇవ్వడం ప్రారంభమై ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. కొందరు చేసిన పొరపాటు నేడు అందరిపట్ల గ్రహపాటుగా. మారి పేదలని కూడా చూడకుండా న్యాయ బద్ధమైన పనులకు కూడా లంచాలు తీసుకుని రక్తం పీలుస్తున్న జలగలు



అధికమైయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం లంచవతారం పెట్రేగి పోతోంది. పనిని బట్టి కోట్లనుండి లక్షల నుండి వేల రూపాయలదాక లంచాలు తీసుకుంటున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీనికి హొదా కూడ పరిగణలోకి తీసుకోవడం లేదు. ఏ స్థాయిలో ఉన్నా లంచం కోసం దిగజారి చేయి చాచుతున్న ఉదాంతాలు కోకొల్లలు.

**దొరికితేనే దొంగలా?**

అవనితీకి పాల్పడుతున్న అధికారులు కొందరు మాత్రమే ఏ సీ బీ వలలో పడుతున్నారు. కొందరిని పట్టించే సహసం చేయడం లేదనేది జగమెరిగిన సత్యం ఇక్కడ దొరికితేనే దొంగలుగా గుర్తిస్తున్నది సమాజం. దొరకని దొంగలు అడ్డు అదుపు లేకుండా లంచాలు మెక్కుతున్నారని వారిని టార్గెట్ చేయడానికి సహసించడం లేదని పలువురు భావిస్తున్నారు. కొందరు అధికారులు ఇష్టారాజ్యాంగం లంచాలు దండుకుంటున్న వారిని ఏ సీ బీ అధికారులకు పట్టించడానికి కొన్ని అడ్డంకులు ఏర్పడుతున్నాయని ముందుగా వారి సామాజిక స్థితి, రాజకీయ నాయకుల అండదండలు, పలుకుబడి తదితర విషయాల్లో అగ్రగామిగా ఉన్న ఉద్యోగుల జోలికి ఎవ్వరు వెళ్ళడం లేదనేది మెజారిటీ ప్రజల అభిప్రాయం. భారీ మొత్తం లంచాలు తీసుకుంటున్న వారు ఇచ్చేవారు ఇద్దరు బడా బాబులైతే ఇక్కడ ఏ సీ బీ తో పనిలేదు. బలహీనులైన ఉద్యోగులను పట్టించిన ఏమికాదు అనుకున్నప్పుడు ఏ సీ బీ అవసరం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో నే పెద్ద తిమింగాళాలు తప్పించుకున్నాయనేది పలువురి అభిప్రాయం. ప్రభుత్వ ఉద్యోగం లో వేతనం కంటే పై రాబడి అధికంగా ఉంటుందనేది నానుడి. కొన్ని శాఖలు మినహిస్తే కొన్ని శాఖల్లో భారీ మొత్తం పై రాబడి వస్తుందన్న విషయం వారి ఆర్థిక పరిస్థితి అద్దం పడుతోంది. ప్రభుత్వ చిరు ఉద్యోగి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న వారు అనేకం. వారి రాబడికి గడుపుతున్న జీవితానికి పొంతన కుదరదు. ఇక్కడ దొరికితేనే దొంగలు కాకుండా ఉద్యోగుల ఆర్థిక పరిస్థితి పై కూడా నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు. ఉన్నఫలంగా లక్షాధికారులు ఏలా అవుతున్నారు విలాసవంతమైన జీవితాలను ఏ ఆధాయ వనరులతో గడుపుతున్నారు అనే విషయంపై కూడా ఆరాదీసి సంపాదనకు మించిన ఆస్తులు ఉన్న వారి భరతం కూడా పట్టాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

## ముస్లిం కాలనీ వరద సమస్యకు..

# శాశ్వత పరిష్కారం చేయాలి

### • సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు





**మధిర, అక్టోబర్ 29 (నినాదం):** మధిర మునిసిపాలిటీ పరిధిలోని ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీల ప్రజలు వర్షాలు వచ్చిన ప్రతిసారి తాము తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వరద నీరు తమ ఇళ్లలోకి ప్రవహిస్తుందని, రోడ్లు , నివాసాలు వర్షపు నీటితో నిండిపోయి ఇంట్లో నివసించడానికి అవకాశం లేక తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని, తమ ఇళ్లలోకి పాములు తేళ్లు వస్తున్నాయని, వరద ముంపుకు పదే పదే గురవుతున్నామని, ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేసిన ఉపయోగం లేకుండా పోయిందని బుధవారం కురిసిన వర్షపు నీటితో మునిగిపోయిన కాలనీ ప్రజలను పరామర్శించి సమస్యలను పరిశీలించడం కోసం వెళ్ళిన సిపిఎం నాయకుల బృందం ముందు నాయకుల బృందం ముందు తమ ఆవేదనను కాలనీవాసులు తెలియజేశారు. విషయాన్ని వెంటనే సిపిఎం నాయకులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పరిశీలన కోసం వచ్చామని కమిషనర్ అందుబాటులో లేరని వచ్చిన అధికారులు తెలియజేయడంతో ఆగ్రహించిన ప్రజలు కమిషనర్ వెంటనే రావాలని తమ సమస్యలను పరిష్కరించాలని, వరద నీటితో చిక్కుకున్న మాకు తక్షణం వర్షపు నీరు బయటకు పోవడానికి ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మధిర–వైరా రహదారిపై ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ అధికారులు , ప్రజా ప్రతినిధుల,తీవ్రమైన నిర్లక్ష్యానికి నిలువెత్తు రూపం ఈ ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ ప్రజల దుస్థితి. వర్షాలకు నీరంతా ఇళ్లల్లోకి ప్రవేశించి రోడ్డుకు, ఇంటికి డ్రైనేజీ కాలువకు తేడా లేకుండా వరద నీటితో నిండిపోయాయని అన్నారు. ప్రజల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. మోడల్ కాలనీ గా చేస్తామని బట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, అది మురుగునీటి కాలనీగా మారిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారని అన్నారు. మా కాలనీ నీ మోడల్ కాలనీగా చేయకపోయినా పర్వాలేదు కానీ మురుగునీరు బయటకు పోయేటట్లు కనీస డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి సిసి రోడ్లు నిర్మిస్తే చాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు నాయకులను, అధికారులను, అడిగి అడిగి వారి హామీలను విని తమకు ఎలాంటి న్యాయం జరగలేదని అందుకే ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారని అన్నారు ప్రజలు చేసే న్యాయమైన పోరాటానికి సిపిఎం మద్దతు ఉంటుందని వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమిస్తామని వారి పట్ల సవతి తల్లి ప్రేమ సరికాదని వెంటనే శాశ్వత పరిష్కారంగా రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మందా సైదులు, డివిజన్ నాయకులు పాపినేని రామనర్సయ్య, పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మరియు ఇతర నాయకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు. కొంతసేపటి తర్వాత ఆందోళన కార్యక్రమం వద్దకు వచ్చిన మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్, పట్టణ సీఐ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆందోళన పిరమించడం జరిగింది. ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ లోని వరద నీటితో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి తక్షణ సహాయక చర్యలను చేపట్టారు స్పందించిన అధికారులకు సిపిఎం పార్టీ ధన్యవాదాలు తెలియజేసింది.

## కాంట్రాక్టు, వలస కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 (నినాదం):** కాంట్రాక్ట్ వలస కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. అక్టోబర్ 25, 26 తేదీలలో సిఐటియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాల్గవ మహాసభలు చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో జీడిమెట్ల ప్రాంతానికి చెందిన పారిశ్రామిక హమాలీ సంఘం నాయకులు ఈ దేవదానం ను జిల్లా ఉపాధ్యక్షులుగా, పసుల అంజయ్యను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన షాపూర్ నగర్ కార్యాలయంలో దేవదానం, పసుల అంజయ్యను సన్మానించారు. అనంతరం దేవదానం మాట్లాడుతూ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా వారికి అండగా ఉండి సిఐటియు ఆధ్వర్యంలో న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు. గతంలో కూడా చాలామంది యాజమాన్యాలు పనిచేయించుకొని వేతనాలు ఇవ్వకుండా కార్మికులను విధుల నుండి తొలగిస్తే సిఐటియు ఆధ్వర్యంలో ఆ కార్మికులకు వేతనాలు ఇప్పించిన్నట్లు పేర్కొన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో యాజమాన్యాలు వలస కార్మికులను పర్మినెంట్ కార్మికులు గా కాకుండా కాంట్రాక్టు కార్మికుల పేరుతో రోజుకు 12 నుండి 16 గంటలు పనిచేస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని, కనీస వేతనాలు అమలు చేయకుండా కనీసం ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యం కల్పించకుండా దోపిడీకి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగినప్పుడు కావలసిన నాణ్యమైన వైద్యం చేయించకుండా గాలికొదిలేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే అదునుగా జీడిమెట్ల ప్రాంతంలో కొంతమంది కార్మిక నాయకుల ముసుగులో ప్రమాదాలు జరిగినా కార్మికులకు నష్టపరిహారాల సెటిల్మెంట్ల పేరుతో కార్మికులకు అన్యాయం చేస్తూ, వాళ్లకు మాత్రం న్యాయంచేసుకుంటున్నారని వాపోయారు. అసంఘటిత రంగంలో పనిచేసే హమాలి, భవన నిర్మాణ, రమణారంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కీలుకాని లక్ష్మణ్, కే శీను, డి కరుణాకర్, శ్రీశైలం, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత, దేశ భక్తి పెంపునకు

# సర్దార్ 150 యూనిట్ మార్చ్

### టెలికాన్ఫరెన్స్‌లో రాజ్యసభ సభ్యులు కేసరి దేవ్ సిన్హా జ్వాల



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 29( నినాదం):** సర్దార్ వల్ల భాయ్ పటేల్ 150 వ జ యంతి ని పురస్కరించుకొని ప్రజలలో జాతీ య సమైక్యతను దేశభ క్తిని పెం పొందించేందుకుగాను, కేంద్ర యువ జన వ్యవహారాలు, క్రీడల మంత్రి త్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్, ఎన్ఎస్ఎస్ సహ కారంతో "సర్దార్ ఏ150 యూనిట్ మార్చ్" ను ని ర్వ హించనున్నట్లు ఎంపీ రాజ్యసభ స భసభ్యులు కేసరి దేవ్ సిన్హా జ్వాల బుధవారం టెలికాన్సులో తెలిపారు. ఉమ్మడి నల్గొండ, సూర్యాపేట జిల్లాల అధి కారులతో కలిసి మీడియా ప్రతిని ధులతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫెరెన్స్ లో మాట్లాడారు. జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ ప టేల్ పాత్ర , జాతి నిర్మాణంలో యు వతను ప్రోత్సహించడం ద్వారా 20 47 నాటికివికసిత్ భారత్ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా ఈనెల 31 నుం డి నవంబర్ 25 వరకు జిల్లాలలో వి దతలవారీగా కార్యక్రమాలను నిర్వ హించడం జరుగుతుందని, 3 రో జుల పాదయాత్రను జిల్లాస్థాయిలో నిర్వహించాలని, ప్రతి పాదయాత్ర 8 నుండి 10 కిలోమీటర్లు ఉండేలా చూడాలని, ఈ పాదయాత్రలో క నీ సం 500 మంది యువత, విద్యార్థు లు పాల్గొనేలా చూడాలని ఆయన అధికారులతో కోరారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అ ధికారులతో కోర్ కమిటీలను ఏర్పా టు చేయడం జరిగిందని , ఇందులో విశ్రాంత ఐఏఎస్ అధికారులు,జిల్లా యువజన సర్వీస్ల అధికారి, ఇతర అధికారులు, ప్రతినిధులతో కో–ఆ ర్డి నేషన్ కమిటీలను ఏర్పాటు చేశా మని చెప్పారు.ఎంపీ, రాజ్యసభ సభ్యులు కేసరి దేవ్ సిన్హా జ్వాల కేంద్ర ప్రభుత్వ ఆ దేశాల మేరకు నల్గొండ జిల్లాలో స ర్దార్ ఏ 150 యూనిట్ మార్చ్ కా ర్యక్రమాన్ని విజయవంతం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, డిపిఆర్ఓ వెంకటే శ్వర్లు ,జిల్లా క్రీడల అభివృద్ధి అధికా రి ఎం డి అక్బర్ అలీ, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, మెప్మా పిడి శ్రీనివా స్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్ష పతి, మైభారత్ ప్రతినిధి కృష్ణ , సా మాజిక కార్యకర్త సురేష్ గుప్తా, త దితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సర్దా ర్ ఏ150 యూనిటీ మార్చ్ పై రూ పొందించిన గోడప త్రికను ఆవిష్కరించారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకే..

# మద్యం వ్యాపారాలు నిర్వహించాలి

### సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 29(నినాదం):** నూతనంగా 2026 – 2027 రెండు సంవత్సరాలకి ఇటీవల కాలంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ లక్కీ డ్రా ద్వారా మరిపెడ మున్సిపాలిటీలోని ఐదు షాపులను దక్కించుకున్న వ్యక్తులు మద్యం అమ్మకాలను ఎమ్మార్పీ ధరలకు ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే వ్యాపారాలను కొనసాగించాలని షాపులు దక్కించుకున్న యజమానులు లేదా షాపులు కొనుగోలు చేసిన యజమానులు ఆ మొత్తాన్ని రాబట్టుకోవడానికి ప్రభుత్వ నిబంధనలకు ఉల్లంఘించి అధిక ధరలకు మద్యం విక్రయించి ఈ ప్రాంతంలో వ్యాపారాలను కొనసాగించాలని అనుకొంటే ప్రజలను ఆర్థిక దోపిడీకి గురిచేసినట్లయితే ప్రజా పోరాటాలను కొనసాగించవలసి వస్తుందని కాబట్టి వ్యాపారస్తులు ఈ రెండు సంవత్సరాల కాలంలో సామాన్యులకు అందుబాటు ధరల్లో మద్యం అమ్మకాలు చేపట్టాలని సిపిఐ మరిపెడ మండల సమితి తరపున వ్యాపారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న,సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్,నారాయణ,అంజి,రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి : తిరుమలగిరి అశోక్




**మిర్యాలగూడ అక్టోబర్ 29 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో చేతికొచ్చిన పంటలు నీటిపాలై అన్నదాతలు కన్నీటి పర్వతం అవుతున్నారని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు బుధవారం ఆయన మాట్లాడుతూ అప్పులు చేసి పెంచుకున్న వరి పత్తి పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో నేల రాలిపోతున్న వరి పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతుని ఆదుకోవాలని ఆయన అన్నారు వరి కోతల సమయంలో వచ్చిన ఈ తుఫాను ప్రభావం వల్ల రైతులు తీవ్ర నష్టపోయారని ఆయన అన్నారు కష్టపడి ఆరు నెలలు గా చెమటోడ్చి పండించిన పంట నేలపాలు అవ్వడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొంది కాబట్టి తక్షణమే నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు

గురువారం, తెలంగాణ
30 అక్టోబర్ 2025
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు



**చేవెళ్ళ అక్టోబర్ 29(నినాదం):** స్థానిక సంస్థల ఎలక్షన్లలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని,మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి మ్యాడిమల గ్రామాల, నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీలో కి మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ ల ఆధ్వర్యంలో,మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రరెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నేపథ్యంలో వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని, రానున్న స్థానిక సంస్థల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని, టిఆర్ఎస్ పార్టీకి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. రావులపల్లి నుంచి ముడిమ్యాల పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటికే నర్సింగ్ రావు, కె. మధు, లక్ష్మన్ కుమార్, బుర్ల మల్లేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ ని వీడి బిఆరెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిఆరెస్ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, సినియర్ నాయకులు గోనె కరుణాకర్ రెడ్డి, శేరి రాజు,పీఏ డైరెక్టర్ మాధవరెడ్డి, ముడిమ్యాల మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలత దర్శన్, మాజీ ఉప సర్పంచులు శేరి శ్రీనివాస్, గోనే మాధవ్ రెడ్డి, నాయకులు బి. శ్రీనివాస్, మధుసూదన్ గౌడ్, కె. రాము, బి. శివ కుమార్ తదితరులు ఉన్నారు.

## పేదోళ్లకు భరోసా ఆర్థిక భరోసా..

### లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే



**చేవెళ్ల అక్టోబర్ 29(నినాదం):** పేదింటి ఆడపిల్లలకు ఆర్థిక భరోసా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అని శాసనసభ్యులు కాలె యాదయ్య అన్నారు.బుధవారం చేవెళ్ల నియోజకవర్గం లోని శంకర్ పల్లి, చేవెళ్ళ మండల పరిధిలోని లబ్ధిదారులకు పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో లబ్దిదారులకు లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను, %=౦%.1,41,02,256/- (రూపాయలు ఒకకోటి నలబై ఒక్క లక్షల రెండు వేల రెండు వందల యాబై ఆరు)లి విలువ గల 141 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు ఆర్థిక భరోసా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలను అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మొంథా తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సూచించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి వంటి సమస్య లు ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించవల్సిందిగా తెలియచేసారు. కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండలని కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. జిహెచ్ఎంసి అధికారులు, హైడ్రా సిబ్బంది, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదని, విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదని, ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదని సూచించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి దూసుకుపోతుంది. లంకల దీపక్ రెడ్డిని అభ్యర్థిగా నిలబెట్టిన బిజెపి గెలుపు కోసం విశేషంగా కృషి చేస్తోంది. బిజెపి నాయకుల ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ప్రచారానికి వచ్చిన బిజెపి నాయకులను ప్రజలు సాదరంగా స్వాగతిస్తున్నారు. బుధవారం జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా షేక్ పేట్ డివిజన్ పరిధిలోని అపర్ణ ఔరా, హిల్ పార్క్, గేటెడ్ కమ్యూనిటీ వాసులు, ఓయూ కాలనీ వాసులతో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయమని, మంచి మెజారిటీ సాధిస్తామని వెల్లడించారు.

# మావోయిస్టు రాజకీయ ఖైదీ సంజయ్ దీపక్ రావు నిరాహార దీక్ష

**చర్లపల్లి సెంట్రల్ జైలు మానస, మంజీర బ్లాక్‌లలో ఖైదీల హక్కుల ఉల్లంఘనలు**

**వెంటనే రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ విచారణ జరపాలని డిమాండ్**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్29(నినాదం):** చర్లపల్లి సెంట్రల్ జైలులోని మానస, మంజీర బ్లాక్‌లలో ఉన్న ఖైదీలను చట్టప్రకారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వారి బ్లాక్‌లలో తిరగడానికి అనుమతి ఇవ్వవలసి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆ హక్కును ఉల్లంఘిస్తున్నారని సమాచారం.. కొంతమంది ఖైదీలను బ్లాక్ వరండాలో లాకప్ చేస్తుండగా, మరికొందరిని సెల్‌లలో బంధిస్తున్నారు. కానీ వారిని బ్లాక్‌లలో స్వేచ్ఛగా తిరగనివ్వడం లేదు. దాని మూలంగా ఆ ఖైదీలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. డిఎల్ ఎస్ ఎ ఈ రెండు బ్లాక్‌లలో ప్రధానంగా రాజకీయ ఖైదీలను ఉంచారు. రాజకీయ ఖైదీలు ఉంటున్న మానస, మంజీర బ్లాక్‌లలో జడ్జిల నిరంతర పర్యవేక్షణ లేకపోవడం వల్ల, ఆ ఖైదీలకు వారి బ్లాక్‌లలో తిరగడానికి ఎలాంటి అవకాశం ఇవ్వడం లేదని సమాచారం అందుతోంది. అధిక భద్రత" పేరుతో చట్టాన్ని తప్పుగా వాడుకుంటూ, రాజకీయ ఖైదీలనే కారణంగా ఖైదీల ప్రాథమిక హక్కులను అణచివేయడానికి జైలు సూపరింటెండెంట్ ప్రయత్నిస్తున్నారనేది ఆరోపణలు వస్తున్నాయి. మంజీర, మానస బ్లాక్‌లలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లాకప్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేస్తూ, ఆరోపిత సిపిఐ (మావోయిస్ట్) సెంట్రల్ కమిటీ సభ్యుడు సంజయ్ దీపక్ రావు అక్టోబర్ 28 నుండి నిరాహార దీక్ష ప్రారంభించారు. మేము తక్షణమే చట్టప్రకారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఖైదీలకు వారి బ్లాక్‌లలో స్వేచ్ఛగా తిరగడానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న పరిస్థితి సూపరింటెండెంట్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఖైదీలు బ్లాక్‌లలో స్వేచ్ఛగా తిరగడానికి అనుమతి ఇస్తున్నారా లేదా అనేది స్పష్టంగా చెప్పాలి. వరండా లాకప్ చేస్తున్నాం, సెల్‌లలో నిర్బంధం చేయడం లేదు అనే అవకాశవాద వాదనలతో న్యాయస్థానాల నుంచి తప్పించుకోకుండా, నిజంగా స్వేచ్ఛగా తిరగడానికి అనుమతిస్తారా లేదా అనేది రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో వారి న్యాయవాది జాబాలి వేసిన కేసు నం. 1253/IN/2025 లో సూపరింటెండెంట్ స్పష్టంగా చెప్పాలి. ఆ బ్లాక్‌లలో ఉన్న సిసిటివి ఫుటేజీల ఆధారంగా సూపరింటెండెంట్‌పై విచారణ జరిపి కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే, డిఎల్ ఎస్ ఏ జడ్జిలు క్రమం తప్పకుండా మానస, మంజీర బ్లాక్‌లలో పర్యవేక్షణ చేసి, ఖైదీల హక్కులు ఉల్లంఘించబడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని గట్టిగా కోరుతున్నట్లు సమాచారం.

# గ్రామంలోనే స్వయం ఉపాధి






- శాసనసభ్యులు కాలె యాదయ్య
- యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ విడిసి ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పరికరాలు పంపిణీ

**చేవెళ్ల అక్టోబర్ 29 (నినాదం):** గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలు యువకులు స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ విడిసి, కృషి చేస్తుందని శాసనసభ్యులు కాలె యాదయ్య రంగారెడ్డి జిల్లాల గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో మైక్రోసాఫ్ట్ అనుసంధానంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ విడిసి కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పేస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కాలే యాదయ్య గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామాల్లో స్వయం ఉపాధి శిక్షణ అనేది గ్రామీణ నిరుద్యోగ యువతకు నైపుణ్యాలను వెలికి తీసేందుకు మంచి అవకాశం అని,అన్నరు. గ్రామంలోని మహిళలు యువకులు సమయాన్ని వృధా చేయకుండా గ్రామాల్లోనే నిర్వహిస్తున్నటువంటి సమయం ఉపాధి శిక్షణ తరగతులు నేర్చుకుని రాణించాలని అన్నారు. అనంతరంగ్రామాల్లో ఉన్న మహిళలకు,యువతకు రోజువారీగా సంబంధించిన వృత్తిలో వారికి అవసరమయ్యే పరికరాలు కుట్టు మిషన్లు, కూరగాయల బండ్లు, ప్లంబర్ కిట్, ఎలక్ట్రిషన్ కిట్లు, డ్రై క్లీనింగ్ మెషిన్, ఐరన్ బాక్స్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ లీడర్షిప్ టీం చందన గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, మాజీ సర్పంచులు కాజ మియా, జనార్ధన్ రెడ్డి, నాయకులు స్వామి, శ్రీనివాస్, రమేష్, యాదయ్య, జానీ మియా, శేఖర్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

# గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కరించండి





- ఎమ్మెల్యే జారెకు పట్టభద్రుల వినతి..
- స్పందించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ
- సమస్యల పరిష్కార దిశగా అధికారులకు ఆదేశాలు


**దమ్మపేట, అక్టోబర్ 29(నినాదం):** మండల కేంద్రంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని మండలానికి చెందిన పట్టభద్రులు బుధవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రధాన సమస్యలైన జనరల్ జూనియర్ కళాశాల, అలాగే ఐటిఐ పాలిటెక్నిక్ కు సంబంధించిన కాలేజీలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఇటీవల నూతన గ్రంథాలయానికి స్థలం కేటాయించిన తెలిసినదే కాబట్టి అట్టి గ్రంథాలయానికి ఆధునిక టెక్నాలజితో పోటీ పరీక్షలకు సైతం దీటుగా ఉండే విధంగా ఏర్పాటు చేసి నిర్వహణలో గ్రామ పట్టభద్రులు భాగ్యస్వామ్యం ఉండేలా చొరవ చూపాలని కోరారు. మండలంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండి దుర్వాసన వెదజల్లుతుందని దీంతో దోమలు ఎక్కువగా వృద్ధి చెంది ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని ఈ దిశలో మురుగునీరు సమస్య పరిష్కరించి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని తెలిపారు.

**రోడ్డుపై రద్దీ ప్రదేశంలో అక్రమ వ్యాపారాలు తొలగించాలి...**
రోడ్లపై ఎక్కువగా జనసంచారం ఉండే ప్రదేశంలో అక్రమ వ్యాపారాలు తొలగించాలని, మాంసపు దుకాణాలు ఊరు బయట ఉండేవిధంగా స్థలం కేటాయించాలని, అదేవిధంగా కూరగాయల మార్కెట్ ను ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన గల గ్రామపంచాయతీ స్థలంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ దిశలోనే హిందూ స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్మించే దగ్గర చుట్టూ కాంక్రీట్ ఫ్లోర్ నిర్మాణం మరియు స్మశానంకు పూర్తిస్థాయిలో ప్రహరీ నిర్మించి డ్రైనేజీ పై ఫుట్ పాత్ నిర్మించి రామాంజనేయ కుంట చుట్టూ వాకింగ్ చేసే విధంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు తెలిపారు.

**బస్టాండ్లోకి బస్సులు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలి.....**
మండల కేంద్రంలోని బస్టాండ్ కు బస్సులు సరిగా రాక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దూర ప్రాంతాలకు ప్రయాణించాలంటే మండలపల్లి వెళ్లాల్సి వస్తుందని ఆయనకు తెలిపారు. సంబంధించిన బస్టాండ్ ఆధునికరణకు నిధులు కేటాయించిన సందర్భంగా బస్టాండ్ ను బస్టాండు మరమ్మతులు చేపట్టి సత్తుపల్లి నుండి మండలపల్లి మీదుగా అశ్వారావుపేట మరియు సత్తుపల్లి వెళ్లే బస్సులను దమ్మపేట బస్టాండ్ కు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, అలాగే ప్రయాణికులకు సమయవేళ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పట్టభద్రులు ఆంగోతు బాలాజీ, గట్ల నాగరాజు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, వనమా శ్రీనివాసరావు, పానుగంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల హెచ్చరిక - రైతుల రక్షణకు చర్యలు ప్రారంభం..

- మొంథా తుఫాన్ ప్రభావం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి
- మంత్రి తుమ్మల
- పంట నష్టం పై వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు సిద్ధం చేయాలి



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం ):** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మొంథా తుఫాన్ ప్రభావంతో ఇవాళ, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పత్తి పంటలకు తీవ్ర నష్టం సంభవిం చినట్టు మంత్రి తుమ్మల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చేలల్లో కోత దశలో ఉన్న పత్తి తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఇళ్లలో నిల్వ ఉంచిన పత్తిని తడవకుండా రక్షించుకోవాలని, వరి కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని రైతులకు సూచిం చారు.తుఫాన్ వల్ల నష్టపోయిన పత్తి, వరి, ఉద్యాన పంటలపై నివేదికలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.సీసీఐ కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో ఉన్న పత్తి తడవకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. ఖమ్మం నగరంలో లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు నిల్వ లేకుండా మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు వాగులు-వంకలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులు కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దెబ్బతిన్న కల్వర్టులు, పొంగి పొర్లుతున్న లో-లెవెల్ కాజ్‌వేల వద్ద పోలీసు సిబ్బంది తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.వర్షాలు తగ్గిన అనంతరం పంట నష్టం వివరాలు సేకరించి, ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు.

## కారును ఢీకొన్న డీసీఎం

### ముగ్గురికి గాయాలు







**చేవెళ్ల, అక్టోబర్ 29( నినాదం):** కారును డీసీఎం ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాల పాలైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంద.స్థానికుల వివరాల ప్రకారం.. చేవెళ్ల నుండి శంకర్ పల్లి వైపు వెళుతున్న డీసీఎం దేవుని ఎర్రవల్లి గేటు వద్దకు రాగానే ఊర్లోకి వెళుతున్న షిఫ్ట్ కారు ను ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో కారులో ఉన్న ఊరేళ్ళ కు చెందిన బండ్ల శేఖర్ కు స్వల్ప గాయాలు కాగా, అతని తల్లి చంద్రమ్మ , చెల్లెలు స్వప్న కు ఎడమ బుజం ఎముకలు విరిగాయి. తలకు కూడా బలమైన గాయాలు కావడంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు సన్మానం

### ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో సత్కారం



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 29: (నినాదం):** మాదిగ సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును అందజేసింది. మూడు దశాబ్దాల పాటు మాదిగ సామాజిక వర్గ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగించి రిజర్వేషన్లను దక్కించుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు మందకృష్ణ మాదిగకు అందజేసిన విషయం విదితమే. కాగా మంద కృష్ణ మాదిగ బుధవారం ఖమ్మం పర్యటనకు వచ్చారు. ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జర్నలిస్టులు ఘనంగా మందకృష్ణ మాదిగను శాలువా కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానం చేశారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ కు విచ్చేసిన సందర్భంగా మందకృష్ణ మాదిగను ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి,జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, చెరుకుపల్లి శ్రీనివాస్, సాయి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పానకాల రావు, పెంటి వెంకటేశ్వర్లు, రామారావు, ఎస్ డి యాదగిరి, మంద వెంకటేశ్వర్లు, పూర్ణ, ఉపేందర్, సాయి, హుస్సేన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నవంబర్ 2 వరకు పత్తి కొనుగోళ్ళు నిలిపివేత

**చింతపల్లి, అక్టోబర్ 29 (నినాదం):** తుఫాన్ కారణంగా రాబోవు నాలుగు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే సూచనలు ఉండడంతో నేటి నుంచి నవంబర్ 2 వరకు పత్తి కొనుగోలు కేంద్రాలలో పత్తి కొనుగోలును నిలిపివేసినట్లు మాల్ మార్కెట్ కమిటీ కార్యదర్శి వేణు కుమార్ తెలిపారు. రైతులు నవంబర్ మూడో తేదీ వాతావరణ పరిస్థితిననుసరించి స్లాట్ బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం స్లాట్ బుక్ చేసుకున్న రైతులు తమ స్లాట్ ను రద్దు చేసుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా పత్తి తేమ శాతం సి సి ఐ. నిర్దేశించిన తేమ శాతం 8 శాతం నుంచి 12 శాతం వరకు ఉండే విధంగా రైతులు తమ పత్తిని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఆయన తెలిపారు. తేమ శాతాన్ని తెలుసుకునేందుకు ఏ ఓ, ఏఈఓ, లతోపాటు మార్కెట్ యార్డులలో హెల్ప్ లైన్ వద్ద తేమ శాతాన్ని పరీక్షించే యంత్రం ద్వారా ప్రేమ శాతాన్ని పరీక్షించుకుని పత్తిని వాహనాలలో లోడు చేసుకోవాలని ఆయన సూచించారు. పత్తి కొనుగోలుకు ఏర్పడిన అసౌకర్యానికి రైతులు సహకరించాలని ఆయన కోరారు.

